కల్లుగీత కార్మికుల మహాధర్నాకు పెద్దఎత్తున తరలిరావాలి

-రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కులు సాధించుకునేందుకు ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి ఈప్రాంతం నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల పవిందర్‌గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున అక్కన్నపేట మండలంలోని కట్కూర్,కేశవాపూర్,తోటపల్లి గ్రామాలలో సంఘం నాయకులతో కలసి మహాధర్నాకు సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు గీత బంధుతో పాటు సేఫ్టీ మోకులతో పాటు ప్రతీ టిఎఫ్‌టి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని,ప్రమాద ఇన్యూరెన్స్,చెట్టుపై నుండి కిందపడే వారికి రూ 10లక్షల సహాయం అందించాలనే డిమాండ్‌లతో ఈ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వెల్దుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: భార్య కాపురానికి రావడం లేదని ఓ వ్యక్తి గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. వెల్దుర్తి గ్రామానికి చెందిన నాగరాజు (38)కు పద్దెనిమిది సంవత్సరాల క్రితం గుమ్మడిదలకు చెందిన మాధవితో వివాహం జరిగింది. కాగా వీరికి కుమారుడు ఉదయ్ కిరణ్, కూతురు అమ్ములు అన్నారు. గత సంవత్సరం నుండి మాధవి పిల్లలను భర్త నాగరాజు దగ్గర వదిలేసి తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నిసార్లు అత్తవారింటికి వెళ్లి భార్యను బ్రతిమిలాడి తీసుకొచ్చినప్పటికీ ఉండకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం మాధవిని తల్లిగారి ఇంటినుండి వెల్దుర్తికి తీసుకొచ్చాడు. శనివారం సాయంత్రం భార్య, భర్తల మధ్య గొడవ కావడంతో మళ్లీ తల్లిగారి ఇంటికి వెళ్తానని మాధవి నాగరాజుకు చెప్పడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న గడ్డి మందును సేవించాడు. చుట్టుప్రక్కల వారు నాగరాజును గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న హరీష్‌రావు

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలో జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను అదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు గ్రామ పంచాయతీలలో జాతీయజెండాలను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు జిల్లా అధికారులు, సిబ్బంది మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేత, అడిషనల్ కలెక్టర గరిమాఅగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్‌ఓ నాగరాజమ్మ, ఏసీపీలు, జిల్లా అధికారులు తదితరులు మాట్లాడారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవిష్కరించారు. అలాగే మున్సిపల్‌కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు జాతీయ జెండాను అవిష్కరించారు. సీపీ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను అవిష్కరించారు. కాగా బీజేపీ కార్యాలయం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, సీపీఐ కార్యాలయం వద్ద అ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు జాతీయ జెండాలను ఎగరవేశారు.

సంగారెడ్డిలో...

మాట్లాడుతున్న ఎస్పీ రమణకుమార్

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం సిద్ధించినా హైదరాబాద్‌సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే ఉండేదని, నాటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లాభాయ్ పాటిల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో విజయవంతం కావడంతో 1948 సెప్టెంబరు 17న మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైద్రాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో అంతర్భాగమని ప్రకటించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి అశోక్, సంగారెడ్డి డిఎస్‌పి రమేష్ కుమార్, యస్‌బి ఇన్స్‌పెక్టర్ శివలింగం, ఆర్‌ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామరావ్, యస్‌బి, డిసిఆర్‌బి ఎస్ఐలు సూపరింటెండెంట్ అశోక్, వెంకటేశం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

19న డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రారంభం

-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజర్షిషా

పెద్దశంకరంపేట, సెప్టెంబర్17 ప్రభాతవార్త:

డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఈ నెల 19న మంగళవారం పెద్దశంకరంపేట శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ఆదివారం డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఆయన పరిశీలించారు. రూ.5 కోట్ల 4 లక్షలతో 100 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికపూర్తియిందని, వీటిని మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో కల్పిస్తున్న వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, పీఆర్ ఈఈ సత్యనారాయణరెడ్డి, తహశీల్దార్ గ్రేసిబాయ్, పీఆర్ డీఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, ఎలక్ట్రికల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు ఉన్నారు.

డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక...

ఆదివారం స్థానిక రైతువేదికలో మెదక్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ఆదుకున్న ఘనత సిఎం కెసిఆర్‌దే

-ఎఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

ములుగు, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): కులవృత్తులకు జీవం పోసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు తెలిపారు. ఆదివారం అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన గొల్లకురుమలకు అచ్చాయిపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో 13 గొర్రెల యూనిట్లను, మామిడాల గ్రామంలో స్థానిక ఎంపిటిసి లింగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 8 గొర్రెల యూనిట్లను ఒక్కో లబ్ధిదారునికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు మొత్తం 21 యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల అలసత్వంతో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆర్థికంగా ఎదగలేక బయటకు వెళ్ళి మరో పనిచేసుకోలేక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే కులవృత్తులను ఆదుకునే విధంగా దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థికవ్యవస్థ పెంచేవిధంగా చేశారని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, గొల్ల కురుమల సంఘం మండల అధ్యక్షుడు ఎంజాల ఐలయ్యయాదవ్, వెంకటేష్‌యాదవ్, నాయకులు అర్జున్‌గౌడ్, కొన్యాల బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ప్రజా సంక్షేమానికి, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి మోసం చేసే వారు కావాలో ప్రజలే తెల్చుకోవాలని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ మల్లయ్య గార్డెన్‌లో అదివా రం నియోజకవర్గంలోని 800 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ పథకం మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈసారి ఎన్నికలు నోబుల్..గోబెల్స్ పనిమంతులకు..అబద్దాలు చెప్పే వారికి మధ్య పోటీ జరగబోతుందన్నారు. పనిమంతుల వెంట ఉంటారా.. అబద్దాలు ప్రచారంచేసే వారి వెంట ఉంటారా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కిట్లు పంచడంలో పోటీపడుతుంటే కాంగ్రెస్,బిజెపి నాయకులు తిట్లల్లో పోటీపడుతున్నారని పేర్కొన్నారు. కరువుతో తల్లడిల్లిన పాలమూరులో సిఎం కెసిఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకవచ్చి సాగు, తాగునీరు అందిస్తుంటే అక్కడి ప్రజల్లో, రైతుల్లో అనందబాష్పాలు వస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్లల్లో మాత్రం కన్నీళ్లు వస్తున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో రెండు పంటలు పండి దక్షిణ తెలంగాణ సస్యశ్యామలంగా మారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలతో కూడా పనలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో లంచాలు ఇచ్చిన ఇల్లు దక్క లేదని..తిరిగి తిరిగి కాళ్లు అరిగేవని కానీ నేడు సిఎం కెసిఆర్ ఏ మధ్యవర్తులు పైరవీలు లేకుండా నేరుగా మీ బ్యాంకు ఖాతాల్లోకి మూడు విడతలుగా రూ. 3 లక్షలు పంపిస్తున్నారని తెలిపారు. లంచంలేదు మిత్తి లేదు ఎది లేకుండా మీకు డబ్బులు వస్తాయన్నారు. గృహాలక్ష్మీ పథక ం కింద ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తేవాలన్నారు.లబ్దిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేసుకోవాలన్నారు. దశల వారిగా ఇల్లు లేని ప్రతి పేదవారికి గృహాలక్ష్మీ పథకం మంజూరు చేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఎంపిటిసిల ఫోరం చిన్నకోడూరు మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గృహలక్ష్మీ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సిద్దిపేట అర్బన్ మండలంలోని కిష్టాపూర్ గ్రామ పరిధిలోని శ్రీశృంగేరి శంకరమఠ ం లో సోలార్ సిష్టంను మంత్రి ప్రారంభించారు.

గృహలక్ష్మీ పథకం లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

బిజెపికి రాం రాం బిఆర్ఎస్‌లో చేరిక

బిజెపి సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షుడు యాదగిరి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు యాదగిరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు బూత్ అధ్యక్షులు కార్తిక్, గణేష్ మరో 50 మంది బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు.

కిశోర బాలికలకు సర్టిఫికెట్ల పంపిణీ

రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో దుర్గబాయి మహిళా శిశువు వికాస కేంద్రం సంగారెడ్డి నేతృత్వంలో కుట్టు శిక్షణ, బ్యూటిషియన్ శిక్షణ పూర్తిచేసుకున్న కిశోర బాలికలకు రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ అకుల లలితో కలిసి మంత్రి హరీష్‌రావు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో మంత్రి హరీష్‌రావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పద్మశాలి కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీహాల్స్ ప్రారంభోత్సవం చేయగా కుమ్మరి, కమ్మరి కమ్యూనిటీహాల్, విశ్వబ్రహ్మణ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మాల, విశ్వ బ్రాహ్మణ, శాలివాహన, కుమ్మరి, వడ్డెర సంఘాల వారు వచ్చే ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావునే ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని ఏకగ్రీవ తీర్మాణం పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు,సాయిరాం, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

సిద్దిపేట జిల్లా కేంద్రంలో అదివారం వినాయచవితి పండుగ సందర్భంగా అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో 9 ఏళ్లుగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని పూజించడం శ్రేయస్కరం అన్నారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్య సంపదపై పూర్తి హక్కులు మత్స్యకారులకే

పశు సంవర్ధక, మత్స్య, డెయిరీ అభివృద్ధి, సనిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్

మెదక్ రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని మత్స్య సంపదపై పూర్తి హక్కులు మత్స్యకారులకే కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డెయిరీ అభివృద్ధి, సనిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఆదివారం మెదక్‌లోని గో సముద్రం చెరువులో ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడినడ, మదన్‌రెడ్డిలతో కలిసి ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం 25 మత్స్య సొసైటీలకు చెందిన వెయ్యి మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యరంగాన్ని నాటి ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో పెద్దఎత్తున మత్స్యరంగ అభివృద్ధికి ని ధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షలాది మంది మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచితంగా చేప, రొయ్య పిల్లలను విడుదల చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో పెద్దఎత్తున నీటి వనరులను అభివృద్ధి చేసుకొని ప్రతి నిటీ వనరులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఫలితంగా మత్స్య సంపద మూడింతలు పెరిగిందని, మత్స్యరంగం అభివృద్ధి సాధించిందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. సంపద సృష్టించాలి.. పేదలకు పంచాలనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు పెరిగిన మత్స్య సంపద ఫలాలు అర్హులైన మత్స్యకారులకు అందాలనే ఉద్దేశంతో నూతనంగా లక్ష మంది మత్స్యకారులకు వివిధ మత్స్య సొసైటీలలో సభ్యత్వాలు కల్పిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేస్తూ ఈ వృత్తి గౌరవాన్ని మరింత పెంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ హేమలత, కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మత్స్యశాఖ ఏడీ రజిని తదితరులు పాల్గొన్నారు.

గో సముద్రం చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

రాజ్యాధికారంతోనే బడుగు వర్గాలకు న్యాయం

-డిఎస్‌పి ఆవిర్భావ సభలో డాక్టర్ ఇశారదన్ మహారాజ్

జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:

రాజ్యాధికారంతోనే బడుగు వర్గాలకు (ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ) న్యాయం దక్కుతుందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పేర్కొన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లోఏర్పాటు చేసిన డిఎస్‌పి ఆవిర్భావ సభకు విశారదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత 70 సంవత్సరాలుగా బడుగులకు అధికారం రానియ్యకుండా అగ్రవర్ణాల వారు అణగదొక్కుతూ వస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బడుగు వర్గాల వారికి అధికారం దక్కేలా ఎవరికి వారు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎస్పీపి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ మహారాజ్, న్యాయవాది అంజయ్య, వెంకట్, రిటైర్డ్ తహసీల్దార్ దేవానందం, ఆయా కుల సంఘాల నాయకులు, విద్యావంతులు, మేదావులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా మిలాద్ కమిటీ ఎన్నిక

జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: జహీరాబాద్ మిలాద్‌కమిటిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిలాద్ కమిటి అధ్యక్షుడిగా ఖిజర్ యాఫై, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సలీం హుస్సేన్, ఉపాధ్యక్షులుగా బాబా ఖాద్రి, సహాయకార్యదర్శిగా రిజ్వాన్‌ఖాద్రి, కోశాధికారిగా తాజుద్దీన్, న్యాయ సలహాదారుగా షేక్ వహీద్, సంయుక్త కార్యదర్శిగా యూపుఫ్ సోఫీ, సభ్యులుగా ముంతాజ్ హైమద్, ముస్తహీన్, నయిమ్, ఖాజా, ఖాజా పటేల్, అజీమ్, హఫీజ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీని శాలువాతో సత్కరించారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణి

సదాశివపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు చింత గోపాల్, విశ్వనాథం, విద్యా సాగర్‌రెడ్డి, చౌదరి, ప్రకాశ్, సాతను శ్రీశెలం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వియోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

-హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మెన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి డిమాండ్ చేశారు. ఆదివారం విమోచన దినోత్సవాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంచక్రవర్తి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఉద్యమం సమయంలో విమోజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని,అధికారంలోకి వచ్చాక అమరవీరులను అవమానపరచారని విమర్శించారు. అంతకు ముందు పార్టీ పట్టణ అధ్యక్షులు శంకర్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, నాయకులు జనగామ వేణుగోపాల్‌రావు, ఆయా మండలాల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి,కౌన్సిలర్లు మ్యాదర బోయినచ వేణుయాదవ్,స్వర్ణలత,పందిల్ల ఎంపిటిసి బాణాల జయలక్ష్మి,బిజెవైఎం నాయకులు బొమ్మగాని సతీష్,స్వరూప,ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కెసిఆర్...

బిజెపి మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి

రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంఐఎం పార్టీ మెప్పు, ముస్లింల ఓట్ల కోసం తాకట్టుపెట్టారని బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ విమోజన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుల పాలననుండి విమోచనం చేసేందుకు ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని వారందరిని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చ అధికార ప్రతినిధి తిరుపతిరెడ్డి, నాయకులు కృష్ణ, సంపత్, కొయ్యడ కార్తిక్, మహేందర్, చంద్రం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులరిస్తున్న సిపిఐ నాయకులు

సాయుధ పోరాట యోధుల బాటలో పయనిద్దాం

-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడిపె మల్లేష్

హుస్నాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట యోధుల బాటలో నేటి యువత నడవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా మల్లేష్ తమ పార్టీ నాయకులతో కలసి మండలంలోని పోతారం(ఎస్) గ్రామానికి యెందిన సోమరాజు,హుస్నాబాద్‌కు చెందిన పోగుల మల్లేశం,కమ్యూనిస్టు సావుల ఎల్లయ్యల స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ పోరాట యోదుల ఆశయాల సాధనకు ఎర్ర జెండా నాయకత్వంలో పోరాటాలకు సిద్దంకావాలని నిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పటికి పోరాటయోధుల ఆశయాలు నెరవేరలే వన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్‌సభ్యులు సంజీవరెడ్డి, సుదర్శన చారి,గౌడ పద్మ, నాయకులు ఎల్లయ్య, స్వప్న, బాలవ్వ, రాజవ్వ, సునీత, రజిత, మల్లారెడ్డి, తిరుపతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

-వాహన ర్యాలీని ప్రారంభించిన మాజీ మంత్రి చంద్రశేఖర్

జండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభకు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహ

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పెద్దచెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

పచ్చదనం, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్17 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచారు. అనంతరం 8వ వార్డు శివసాయినగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్ నవనీత జగదీస్, కొల్లూరు చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాలప్ప, లింగంగౌడ్, చౌటకూరు మహిపాల్‌రెడ్డి, లింగారెడ్డి, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్17 ప్రభాతవార్త:

మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రసాయనాలతో తయారుచేసిన వినరగహాలను చెరువులో నిమర్జనం చేయడం మూలంగా కాలుష్యం పెరిగిపోయి జలచరాలు మృతి చెందుతున్నాయన్నారు. మున్సిపల్ వ్యాప్తంగా మట్టి వినాయకులను పూజించేలా ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎందరో త్యాగధనుల ఫలితం తెలంగాణ విమోచన దినోత్సవం

-జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్

కొల్చారం, సెప్టెంబర్17 ప్రభాతవార్త: నిజాం నిరంకుశ పాలన నుండి మనకు 1948, సెప్టెంబర్ 17న స్వాతంత్ర్య సిద్ధించిందని మండల జెడ్పీటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం వరిగుంతం గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ఎందరో అమరులు అయ్యారని, వారందరినీ ఎప్పటికీ స్మరించుకోవాలని, నేటి స్వాతంత్ర్యం వారి వల్లే మనకు సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉమాదేవి శ్రీహరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

వెల్దురినత, సెప్టెంబర్17 ప్రభాతవార్త: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో స్థానిక సర్పంచి ఆముంద భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్య సర్వేక్షన్ గ్రామీణ అవార్డును అందుకున్న సర్పంచ్

అవార్డు అందుకుంటున్న బొంతపల్లి సర్పంచ్ అలెటి నవీన శ్రీనివాస్‌రెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామ అభివృద్ధిని ఆదర్శవంతంగా తీసుకొని గ్రామానికి సత్య సర్వేక్షన్ గ్రామీణ అవార్డును శనివారం పటాన్చెరువు జిఎంఆర్ కన్వర్షన్ హాల్లో సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్‌రెడ్డి ఎంపీడీవో చంద్రశేఖర్‌కు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారులు ఎంపీడీవో, ఎంపిఓ దయాకర్‌రావు, సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్‌రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజిద్దాం

చిన్నశంకరంపేట,సెప్టెంబరు 17,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులనే పూజించాలని రైతు బంధు మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి సూచించారు. ఆదివారం చిన్నశంకరంపేట పట్టణంలో ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పంపగా ఆయన పంపిణి చేశారు. ఆయన మాట్లా డుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వల్ల అనేక సమస్యలు తలెత్తున్నాయని, కాలుష్య నివారణకు అందరు జాగ్రత్తలు తిసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు.

ఘనంగా ఏప్రిలియా ట్రాక్ డే

ఇటాలియన్ పియాజియోగ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ మరియు ఐకానిక్ వెస్పా మరియు స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్‌ల తయారీదారు, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని రైడింగ్ ఔత్సాహికుల కోసం ఆహ్లాదకరమైన మరియు ఉత్తేజకరమైన ట్రాక్‌డేని నిర్వహించింది. ఈఈవెంట్‌లో 100 మంది రైడర్‌లు ఏప్రిలియా యొక్క సరికొత్త పెర్ఫార్మెన్స్ స్కూటర్ ఏప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్‌ను అనుభవాలను పొందారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జంగం శ్రీనివాస్

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి

నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసిన దృశ్యం

ఘనంగా తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలు

పెద్దశంకరంపేట, సెప్టెంబర్17 ప్రభాతవార్త: తెలంగాణ సమైక్యత దినోత్సవం సందర్భంగా పెద్దశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జంగం శ్రీనివాస్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ గ్రేసిబాయ్, పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచి అలుగుల సత్య నారాయణ, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ సంజీవరెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపీవో విఠల్‌రెడ్డి, ఈవో వెంకటరాములు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, నాయకులు వేణు గోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, పున్నయ్య, నారాయణ, రాములు, మాణిక్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తి, సెప్టెంబర్17 ప్రభాతవార్త: వెల్దుర్తిలో ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే తెలంగాణ విమో చనం అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, ఏపీవో రాజు, ఏపీఎం శంకర్ పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, సెప్టెంబర్ 17.ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి జాతీయ సమైఖ్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించగా నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయంలో మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాసులు, మండల కార్యాలయంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మండల రెవెన్యు కార్యాలయంలో తహాశీల్దార్ కమలాద్రి, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం గౌరిశంకర్, పోలీస్ స్టేషన్‌లో సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ ,ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ పద్మ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖ ల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని

నార్సింగిలో...

నార్సింగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః నార్సింగిలో ఆదివారం నాడు జాతీయ సమైక్యత దినోత్సవం పుస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిందం సబితా, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అహ్మద్, ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో కరీం, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ ఎర్రం అశోక్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ రవికుమార్, జడ్పిహెచ్ఎస్, హైస్కూల్‌ల్లో హెచ్ఎంలు జండాను ఆవిష్కరించారు.

రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి యాదగిరి, మండల పరిధిలోని గ్రామాలలో ఆయా సర్పంచ్‌లు జప్తి శివనూర్ షేక్ షరీఫ్, శేరిపల్లి చెప్పాల మల్లేశం, భీమ్‌రావుపల్లి కాపు ఎల్లమ్మ, వల్లూరు ఆనందస్ మహేశ్వరి, సంకాపూర్ సుజాత, సంకాపూర్ తాండా భూలక్ష్మి, నర్సంపల్లి బొమ్మ భారతమ్మ, పెద్ద తాండా చత్రియ నాయక్‌లు జెండాలను ఆవిష్కరించారు. ఎంపీటీసీ కుమ్మరి సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షుడు ఏన్నం లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,సెప్టెంబరు 17,ప్రభాతవార్త: సెప్టెంబర్ 17 సువిశాల భారత్‌లొ తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండల ఎంపీడీవో కార్యాయం ముందు ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, వివిధ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. అలాగే ఆయా కార్యాలయాల ముందు అధికారులు, గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నర్సాపూర్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

శ్రీ వీరబ్రహేంద్ర స్వామి ఆలయంలో వీరబ్రహేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్, సెప్టెంబర్ 17.ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రదాన రహదారి పై గల చిన్నచింతకుంట బస్టాప్ వద్ద పెద్ద చింతకుంట గ్రామ శివారులోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ , విశ్వకర్మ మనుమయ సంఘం అధ్దర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నర్సాపూర్ పట్టణంలో శ్రీ విశ్వకర్మ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ బగనానుడిని రథం పై నర్సాపూర్ పట్ట ణంలో ఊరేగించారు. అటుతర్వాత శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో వీరబ్రహేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం ను నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి ఈ విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు హాజరై శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహేంద్ర స్వామి ఆలయంలోశ్రీ వీరబ్రహేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ ఉత్సవాల్లో బాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల అశోక్‌గౌడ్, నాయకులు పంబళ్ళ బిక్షపతి, కుమ్మరి నాగేశ్ తదితరుల పాల్గొనగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, విశ్వబ్రాహ్మణ స:ఘం నర్సాపూర్ అధ్యక్షులు నరేందర్‌చారి , ఉపాధ్యక్షులు కాళీదాస్‌చారి, నాయకులు దయా నంద్‌చారి, సదానంద్‌చారి, నరేందర్‌చారి, మురళీధర్‌చారి, సుధాకర్‌చారి, వెంకటేశ్‌చారి, నర్సిం హ్మాచారి, నరేందర్‌చారి, సదానంద్‌చారి, దశరథచా రి, లింగంచారి. శ్రీరాము లుచారి మహేశ్‌చారి. తో పాటు మండలంలోని విశ్వబ్రాహ్మణులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలివెళ్లన కాంగ్రెస్ శ్రేణులు

చిన్నశంకరంపేట,సెప్టెంబరు 17,ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. ఆదివారం నాడు భాగ్యనగరంలోని తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు రమణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ భూ స్థాపితం అవుతుందని తెలిసిన తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. పార్టీని అధికారంలోకి తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్,వెంకట్‌గౌడ్, వెంకన్న తదితరులున్నారు.

గాలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో...

నర్సాపూర్, సెప్టెంబర్ 17.ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని తుక్కుగుడాలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరిలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ బహిరంగ సభకు వెళ్ళే వాహనాలకు జెండా ఊపి ప్రారంబించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాలి అనిల్‌కుమార్ కు గజమాల వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి తుక్కు గుడాలో జరుగనున్న సోనియా గాంధీ బహిరంగ సభకు బయిలు దేరి వెళ్ళడం జరిగింది. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయ కులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ జడ్‌పిటిసీ శ్రీనివాస్‌గుప్త,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్,ఉప సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు అశోక్‌గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు అజ్మత్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం

అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి గీతాలాపన చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ అంజయ్య యాదవ్, ఆయా గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్‌లు చేవెళ్ల భాగ్యలక్ష్మి కాశీనాథ్, కాయిదంపల్లి ఎం. బేత్తయ్య, ఐబీ తండా రంజిత్, గొల్లకుంట తాండా సోని రాథోడ్, బహిరన్‌దిబ్బ, మాందాపూర్, ముప్పారం, అప్పా జీపల్లి, రాంపూర్, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేస్తారు.

కౌడిపల్లిలో ఘనంగా రాష్ట్ర సమైక్య దినోత్సవం

కౌడిపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సమైక్యా దినోత్సవాని పురస్కరించుకొని ఆదివారంనాడు మండలంలోని ఆయా శాఖ కార్యాలయంల ఎదుట, ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జేండాను ఏగుర వేసి ఉత్సమాలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కౌడిపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, బ్యాంక్ ఎదుట మేనేజర్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సై విఠల్, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిపి రాజునాయక్, పశుసంవర్ధ శాఖ కార్యాలయం ఎదుట డాక్టర్ రాజు, వ్యవసాయ డివిజన్ శాఖ కార్యాలయం ఎదుట ఎడిఎ పుణ్యవతి, ఇందిరా క్రాంతి పథం ఎదుట మండల సైమక్య అధ్యక్షురాలు పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం ఎదుట డిఈఈ అమరేశ్వర్, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ ఆంజనేయులు, సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్‌లు, బాలికల ఉన్న పాఠశాల యుందు ప్రన్సిపాల్ జాతీయజేం డాను ఏగుర వేసి,జాతీయ గేయాని ఆలపించి, స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యలయంలో ఎంపిపి రాజు నాయక్, వైస్ ఎంపిపి బోడ్ల నవీన్ గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సారరామాగౌడు, నాయకులు నాయికోటి లింగ ం, ఎంపిడిఓ శ్రీనివాస్, డిప్యూటి తహశీల్దార్ తారాబాయి, జేడి ప్రెహెచ్ ఎస్ పాఠశాల చైరె మ్‌న్ జగన్, కౌడిపల్లి, తిమ్మాపూర్ ఎంపిటీసీలు కాలేరు మంజుల శివాంజనేయులు, సార స్వప్న కిషోర్ గౌడు, ఎపిఎం సంగమేశ్వర్, ఆర్ఐ శ్రీహరీ, యువజన సంఘాల నాయకులు, ఆయా శాఖాకార్యాలయం సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

జాతీయ జేండాను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ ఆంజనేయులు

కేసీఆర్ కృషితోనే ప్రత్యేక తెలంగాణ సాకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః సీఎం కేసీఆర్ అకుంటిత దీక్ష, మొక్కవోని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారం అయిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరానపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలి దశ ఉద్యమం నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి తెలంగాణ సమాజంలో ఉన్నపడి ఉంటుందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు 10 సంవత్సరాల కాలంలో బంగారు తెలంగాణగా రూపాంతరం చెందుతోందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధికి ప్రత్యేకంగా నిలుపుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒకరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ విజయ్‌కుమార్, జిహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : బాలకృష్ణ

చిన్నశంకరంపేట,సెప్టెంబరు 17,ప్రభాతవార్త: రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్సె అని టీపీసీసీ సభ్యుడు మ్యాడం బాలకృష్ణ అన్నారు. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భాగ్యనగరంలోని తుక్కుగూడలో నిర్వహించనున్న విజయభేరి సభకు మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బారీగా వాహన శ్రేణిలో తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం అని, బిఆర్ఎస్ పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీలు శివప్రసాద్,ప్రసాద్‌గౌడ్, నాయకులు అంజాగౌడ్, రామచంద్రం తదితరులున్నారు.

అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః మండల కేంద్రమైన అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిరవధిక దీక్షలు 23వ రోజుకు చేరుకున్నాయి. బిజెపి నాయకులు తలారి రవి, సంతోష్, చిన్న, ఐబితాండ నాయకులు రామ్‌చందర్, రమేష్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న వారికి జేఏసీ నాయకులు కే.బ్రహ్మం, కాల రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 రోజులుగా రెవెన్యూ డివిజన్ కోసం ప్రజలు జేఏసీగా ఏర్పడి నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. అల్లాదుర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, బీసీ గురుకుల పాఠశాల, సివిల్‌కోర్టు, ఎస్‌టిఓ తదితర కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్ అధికార పార్టీకి ఉండదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.

నిత్యావసర సరుకులు అందించిన బిజెపి నాయకులు

నార్సింగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ః నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం నాడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురుస్కరించుకొని గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులను అందించిన బిజెపి నాయకులు పుమామిడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ జర్నలిస్ట్ సీనియర్ రాజగోపాల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ 73వ పుట్టినరోజును ఘనంగా నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇంకా దేవుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. 35 కోట్ల ప్రజానీకానికి ఆయుష్మాన్ భారత్ యువజన విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లప్పగారి బాల్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు శరణ చంద్రశేఖర్, కుమ్మరి హరిబాబు, స్వామిరెడ్డి, లక్ష్మణ్, నవీన్, రాజశేఖర్, అ

దొడ్డి కొమురయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి కళావతి తదితరులు

దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

చేర్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పట్టణ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో అంగడి బజార్‌లోని దొడ్డి కొమురయ్య స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బండకింది అరుణ్‌కుమార్, సనాది భాస్కర్, రాళ్ళబండి నాగరాజు, దర్శనం రమేష్, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

చేర్యాలలో విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు

చేర్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీమహమ్మయి దేవి ఆలయంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజలు నిర్వహించి, విశ్వకర్మ జెండానె ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పి.ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు ఎం.నారాయణచారి, ఆర్ గురుమూర్తి, కాసుల రమేష్, పి.శ్రీహరి, పి.కుమార్, కార్యదర్శి ఎం.నర్సింహులు, కోశాధికారి కాసుల చిన్న శ్రీనివాస్, ఆర్.పరిపూర్ణం, ఎం.మల్లేశం, కె.భారత్, కె.రవి, కె.కృష్ణమూర్తి, పి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

దీక్షలో కూర్చున్న రాంసాగర్ గ్రామ జేఏసి నాయకులు

చేర్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు ఆదివారం 7వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన జేఏసి నాయకులు, సర్పంచ్ తాడూరి రవీందర్‌తో పాటు శెట్టిపల్లి సత్తిరెడ్డి, బోయిని మల్లేశం, తాడూరి మల్లేశం, తాడూరి నరేష్, దాసరి మహేష్‌లు కూర్చోగా, చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సిద్ధిలింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మాజీజడ్పీటీసి దాసరి కళావతి, మానవత యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి అంజయ్యగౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందారి సిద్దయ్యలు సంఘీభావం తెలిపారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డిఎవొ అహ్మద్‌ఖాన్

హుస్నాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఆదివారం అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సమీకృత భవన కార్యాలయ సముదాయంలో డిఎవొ అహ్మద్‌ఖాన్, మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకావత్ మానస సుభాష్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు, ఆయా పార్టీ కార్యాలయాలలో నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఎన్నికలు సమీపిస్తుంటే కొత్త బిచ్చగాళ్లు పర్యటిస్తుంటారు

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తుంటే కొత్త బిచ్చగాళ్లు పర్యటిస్తూ ప్రజలను పక్కదోవ పట్టించడం సాధారణమేనని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం ముత్తన్నపేట గ్రామంలో కోటి 30 లక్షలతో చేపట్టిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, పాఠశాల ప్రహరి, ఓపెన్ జీమ్ లాంటి పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముత్తన్నపేటలో రోడ్లను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. గూడులేని పేదలకు గృహలక్ష్మీ పథకం కింద రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు నిర్మల, కవిత, చంద్రకళ, రాజు, ఎంపిడిఓ దమ్మని రాము, పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, శేఖర్ బాబు, మోహన్, దీటీ రాజు, దేవయ్య, శ్రీకాంత్‌యాదవ్, అర్జున్ పాల్గొన్నారు. కాగా నివేదన సభలో బొర్ర జ్ఞానశ్రీ పాడిన పాట సభికులను ఎంతగానో అకట్టుకుంది. చిన్నారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.

తుక్కుగూడ విజయభేరీకి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

తొగుట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : హైదారాబాద్‌లోని తుక్కుగూడలో అదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరీ బహిరంగసభకు మండల పరిధిలోని అయా గ్రామాల నుంచి కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం సాస్వామి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీకి అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. తరలివెళ్లిన వారిలో పార్టీ శ్రేణులు నరేందర్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, నర్సింలు, శ్రీనాకర్‌రెడ్డి, అనిల్, కృష్ణ, ఉప్పలయ్య, స్వామి, బషీరుద్దీన్, కొండల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, స్వామి, తిరుపతిరెడ్డి, రవి, స్వామి, సంతోస్, రాజు, రాజాగౌడ్, స్వామి, కిషన్, నాగరాజు, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తుక్కాగూడ తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

పర్యావరణాన్ని కాపాడుకుందాం : రజితవెంకన్న

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పర్యావరణాన్ని కాపాడుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రంగు, రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలనే పెట్టి పూజించాలన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్, స్వచ్ఛత వారియర్స్ టీం కెప్టెన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛత టీషర్టులు, టోపీలు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. అనంతరం కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా తమ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. సూచించారు. ఇంట్లో చెత్తను తడి, పొడిగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ప్రతీ ఇంటి నుండి ప్రజలు సరుకులకు ఇతర సామాగ్రికి భయటకు వెల్లేటప్పుడు బట్ట సంచులు తీసుకెల్లాలన్నారు. ఎ హుస్నాబాద్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, చిత్తారి పద్మరవిందర్, మ్యాదరబోయిన వేణు యాదవ్, శ్రీనివాస్, గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, రాజు, బొల్లి కల్పన శ్రీనివాస్, భూక్య సరోజన, జనగామ రత్నమాల, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, లలిత,శ్రీలత, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

దామరకుంటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

మర్కుక్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దామరకుంటలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పత్తి నర్సింలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు ప్రభు, యువజన అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్‌గౌడ్, గ్రామ కార్యదర్శి శంకర్‌యాదవ్, కోశాధికారి పరమేశ్‌చారి, ప్రధాన కార్యదర్శి రమేష్‌యాదవ్, నాయకులు అఖిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

దూల్‌మిట్టకు కేజీబీవీ మంజూరు

మద్దూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : 2023-24 విద్యా సంవత్సరానికి గానూ సిద్దిపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటైన దూల్‌మిట్ట మండల కేంద్రానికి కేజీబీవీ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 6,7 తరగతులు ఉంటాయని ప్రతి తరగతికి 40 మంది విద్యార్థుల చొప్పున ఉండేలా ప్రారంభించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని దూల్‌మిట్ట మండల పరిధిలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబర్17, పభాతవార్త : పట్టణానికి చెందిన మాచర్ల మల్లయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదవారం రోజున బిజెపి నాయకులు టీమ్ జేఎస్ఆర్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంకటి కిషోర్, మొలుగురు గణేష్, గడిపె రాజేష్, బత్తుల అరుణ్, మాచర్ల బాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపిపి సుగుణ

కొండపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపిడిఒ కార్యాలయం ముందు ఎంపిపి ర్యాగల్ల సుగుణ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రాంరెడ్డి, ఆర్‌బిఎస్ మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, పిఆర్ఎఈ తిరుపతిరెడ్డి, ఎంపిటీసీలు గుంజాడ బాలాజీ, సర్పంచులు పిడిశెట్టి శ్రీనివాస్, ముసాల్ల కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు మంచాల కనకరాములు, ఆరుట్ల కనకయ్య, పిల్లి నాగరాజు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...

కొండపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం బందారంలో బిజెపి ఆధ్వర్యంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు నీల సత్యం జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విమోచన దినోత్సవన్ని విసమరించిందన్నారు. ప్రతి యేట కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొండపాక మండల కేంద్రంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బర్రె కిషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నల్ల మల్లేశం, బొద్దుల శ్రీకాంత్, చెన్న హరికృష్ణ, తాటోజి రమెష్, నీల వేణు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తుకారాం తండాలో శ్రావణ మాసం ముగింపు పూజలు

భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

కంగ్టి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: మండలంలోని చాప్ల (బి) పంచాయితీ పరిధిలోని తుకారాం తండాలో ఆదివారం శ్రావణ మాసం ముగింపు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తండాలోని భవాని మాత సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై ఆలయలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు కోట లలిత ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్‌కే గంగారం, సర్పంచ్ ప్రకాశ్, నాయకులు, తండా వాసులు పాల్గొన్నారు.

విజయభేరితో బిఆర్ఎస్ పతనం ఖాయం

సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదారాబాద్‌లోని తక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరీతో బిఆర్ఎస్ పతనం ప్రారంభమైందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. హైదారాబాద్‌లో నిర్వహించిన విజయభేరీ సభకు సిద్దిపేట నియోజకవర్గం నుంచి వంద వాహనాలల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక తరహాలోగ్యారంటీ స్కీం పథకాలు తెలంగాణలోనూ అందించడం జరుగుతుందన్నారు. సభను చూస్తుంటే బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వణుకు మొదలైందన్నారు. సీడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గూడరి శ్రీనివాస్(ఎస్టీడి), తాడూరి శ్రీనివాస్‌గౌడ్, గంప మహేందర్‌రావు, పూజల హరికృష్ణ. బొమ్మల యాదగిరి తదితరులు ఉన్నారు.

ఆంజనేయులుయాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడికి సన్మానం

మర్కుక్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన వనం ఆంజనేయులుయాదవ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంగా ఆదివారం దామరకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పత్తి నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం కోసం మండలంలో తనవంతు కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఆ దిశగా మేము కష్టపడి సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు ప్రభు, యువజన అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్‌గౌడ్, గ్రామ కార్యదర్శి శంకర్‌యాదవ్, కోశాధికారి పరమేశ్‌చారి, ప్రధాన కార్యదర్శి రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు అఖిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి గణపతిని పూజిద్దాం

వర్గల్, సెప్టెంబర్ 17(ప్రభాతవార్త): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామాల్లో నెలకొల్పే గణనాథుల విగ్రహాలను మట్టితో తయారుచేసినవే పూజించేలా సహకరించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్ కోరారు. ఆదివారం వర్గల్ మండలకేంద్రంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన పదార్థాలతో గణపతి విగ్రహాలను తయారుచేయడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిఎన్ సెక్రటరీ నర్సింహ్మారెడ్డి, అట్రాక్టివ్ చైర్మన్ కొడాలి చంటి, శానిటేషన్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు కె.నర్సింహారెడ్డి, సభ్యులు మల్లేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వేణు, మోహన్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

కొండపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో మట్టితో తయారు చేసిన మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహ సభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండు మాట్లాడుతూ మట్టి విగ్రహాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పెట్టి పూజించాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొమురవెల్లి సంతోష్, సేక్రటరీ ఉప్పల రాజు, కోశాధికారి చంద్రశేఖర్, నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

కొండపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలమరిందని రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ అన్నారు. మేదినిపూర్‌లో సర్పంచ్ తాడేం దశరథం, సీనియర్ నయకుడు విరురపాక రమేష్‌రెడ్డితో కలిసి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. విజయ్‌కి రూ॥ 60 వేలు, ప్రవీణ్‌రెడ్డికి రూ॥ 55 వేలు, తాడేం కనకవ్వకు రూ॥ 60 వేలు, అక్కవ్వకు రూ॥ 60 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. కార్పోరేట్ అసుపత్రుల్లో నిరుపేదలు ఖరీదైన వైద్యం చేయించుకున్న వారిని ఆర్థికంగా అదుకోవడానికి ప్రభుత్వం సీఎం ఆర్ఎఫ్ అందిస్తుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ మంజూరి చేయించిన మంత్రి హరీష్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిస్క సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేర్ల రమేష్‌ను పరామర్శించిన దేవి రవీందర్

కొండపాక, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : మండల బిఆర్ఎస్‌కెవి అధ్యక్షుడు పేర్ల రమెష్ ప్రమాదవశాత్తు కాలువిరగడంతో ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ శుక్రవారం ఆయనను తన స్వగృహంలో పరామర్శించారు. వైద్యుల సలహా ప్రకారం నడుచుకొవాలని సూచించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. కాలు బాగయ్యే వరకు బయట తిరగకూడని తెలిపారు. ఆయనవెంట మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, కుకునూరుపల్లి ఎంపిటిసి భూరమైన భూములు గౌడ్, నాయకులు ఇరుసాల కర్ణాకర్, మామిడి కృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభకు కాంగ్రెస్ నాయకులు

రామచంద్రాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కాట శ్రీనివాస్‌గైడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కో-ఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, మాజీ కార్పోరేటర్ సపాన్ దేవ్, పిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, వడ్డె క్రిష్ణ, పుట్ట నర్సింగ్, పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు నరేందర్‌రెడి, హరి ప్రసాద్‌రెడ్డి, అంజిరెడ్డి, శశిదర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి సి ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహా, హబీబ్ జానీ, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభకు పయనమైన కాంగ్రెస్ నాయకులు

విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా విశ్వకర్మ జయంతి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లిలో అదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అక్బర్‌పేట-భూంపల్లిలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జెండాను అవిష్కరించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు ధర్మారం బుచ్చయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది నర్సింలు, ఉప సర్పంచ్ నరేష్‌గౌడ్, విశ్వకర్మ సంఘం నాయకులు నర్సింలుచారి, రాజశేఖరచారి, దుర్గాచారి, రంజిత్‌కుమార్‌చారి, చంద్రమౌళిచారి, బాలకిషన్, బాల్‌చారి, యాదగిరి, విఠల్, నరేష్, భాను, భూమయ్య, రాములు, రాము, బాలచంద్రం,అనిల్, బ్రహ్మచారి,లక్ష్మణ్‌చారి, పూర్ణచందర్ పాల్గొన్నారు.

కొహేడలో విశ్వకర్మ జెండావిష్కరణ

కొహెడలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించిన దృశ్యం

కొహేడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మండల కేంద్రంలో శ్రీవిశ్వకర్మ భగవాన్ ప్రాంగణంలో అదివారం కొహేడ గ్రామశాఖ సంఘం అధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా అధ్యక్షులు తిప్పారపు నాగరాజు విశ్వకర్మ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సదానందం, శ్రీకాంత్, స్వామి, రాములు, రవీందర్, రాజలింగం, కనకయ్య, మల్లేశం, స్వామి, లింగాచారి, యోగేంద్ర, జగదీశ్వరచారి, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, రవీందర్, నరేష్, యాదగిరి, సుధీర్,బాలకనకయ్య, శివశంకర్, భూపాల్‌చారి, సాయికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో...



మర్కుక్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించిన దృశ్యం

మర్కుక్, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మర్కుక్‌లో భగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మనుమయ విశ్వజ్ఞ పంచవృత్తుల విశ్వబ్రాహ్మణులు పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, విశ్వబ్రాహ్మణులు ఆంజనేయులు, బాబుచారి, శివచారి, మహేష్‌చారి, వినయ్‌చారి, సాయిచారి, వెంకటేష్‌చారి, కనకాచ

రణభేరి సభకు తరలుతున్న కాంగ్రెస్ నాయకులు

రణభేరి సభకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

చౌటకూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ రణభేరి సభకు చౌటకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు వరకల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రణభేరికి తరలివెళ్లిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కైసర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్, గ్రామ ఉపాధ్యక్షులు ఆబేద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షరీఫ్, బిసి సెల్ అధ్యక్షులు కృష్ణ, మండల నాయకులు జైపాల్‌రెడ్డి, రాములు, గోపాల్, నారాయణ, ప్రభుగౌడ్, రత్నయ్య, రవి, కాశయ్య, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కంగ్టి మండలం నుంచి...

తుక్కుగూడ సభకు తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు

కంగ్టి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ భారీసభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. టిసిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ వాహనాల్లో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.

వినాయకుడి సన్నిధిలో శ్రావణ మాసం ముగింపు పూజలు

వరసిద్ధి వినాయక ఆలయంలో సామూహికంగా పూజలు చేస్తున్న భక్తులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో ఆదివారం శ్రావణ మాసం ముగింపు పూజలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో సామూహికంగా అభిషేకం, అర్చన పూజలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి భక్తులు బైక్ ర్యాలీతో విఘ్నేశ్వరుడిని స్మరిస్తూ ఆలయానికి చేరుకుని లంబోదరుడికి ఆభరణాలను అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు (అన్నదానం) ఏర్పాటు చేశారు.

మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినం రోజున మట్టివినాయకులను ప్రతిష్టించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ పరిధిలోనివారికి మట్టి వినాయకుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మట్టి ఏకదంతులనే ప్రతిష్టించుకోవాలన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మట్టి లంబోదరుడి విగ్రహాలను పంపిణి చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డం పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ పాల్గొన్నారు.

19న తడ్కల్ నూతన మండలం ప్రారంభం

-హాజరవుతున్న ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు

కంగ్టి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: మండలంలోని తడ్కల్ గ్రామాన్ని నూతన రెవెన్యూ మండలంగా ప్రభుత్వం ప్రకటించింది. నూతన మండలాన్ని ఈనెల 19న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన మండల ప్రారంభోత్సవానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నట్లు, కార్యక్రమం విజయవంతానికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌నాయకులు, ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచించారు.

20న డప్పూర్‌లో గురుదివ్య దర్శనం

మనూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: మండలంలోని డప్పూర్ గ్రామంలో ఈ నెల 20వ తారీఖున గురుదివ్య దర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. 20వ తేదీన గ్రామానికి మొగులఖోడ జడగ మఠం పీఠాధిపతులు పరమపూజ్య షడక్షరి శివయోగి డాక్టర్ మురుఘ రాజేంద్రమహాస్వాములు చేరుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారి దర్శనం గ్రామస్థులందరూ చేసుకునేందుకు గురుదివ్య దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పుల్కల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్కల్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను జగద్గురు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విశ్వకర్మ జండాను ఆవిష్కరించి గాయత్రి సమేత విశ్వకర్మ భగవానుని చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పుల్కల్ గ్రామ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వడ్ల మల్లేశం చారి, ఉపాధ్యక్షులు నర్సింలు చారి, మండల అధ్యక్షులు నాగప్ప చారి, సంఘం జిల్లా యూత్ కార్యదర్శి జౌసలి లక్ష్మణ చారి, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు జౌసలి శ్రీనివాస చారి, సంఘం బాధ్యులు వడ్ల విష్ణు చారి, జగదీశ్వర్ చారి, రాజేశ్వర్ చారి, పరిపూర్ణాచారి, పూర్ణ చందు చారి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్‌లో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

కొల్చారం నుంచి విజయభేరి సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దశంకరంపేట నుంచి...

తుక్కుగూడ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి నుంచి తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

కొల్చారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు ఆదివారం కొల్చారం మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కొల్చారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు టపాసులు కాల్చి విజయభేరి సభకు తరలి వెళ్తున్న వాహనాలను మల్లేశంగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 50 బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, పట్లోరి అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, పైతర సర్పంచి సంతోష ఎల్లేశం, సంగాయిపేట మాజీ సర్పంచి బద్య నాయక్, బీసీ సెల్ మండల నాయకులు ఆగంగౌడ్, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాందాపూర్ జనార్ధన్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, మండల కోశాధికారి చందపురం మధుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మమమ్మద్ సమీర్, అశోక్, ఆయుబ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట మండలం నుంచి...

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు ఆదివారం పెద్దశంకరంపేట మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్ జాతీయ జెండా ఎగురవేసి సభకు తరలి వెళ్లారు. పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సైతం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూన్, ఓబీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, జిల్లా నాయకులు రాజేందర్‌గౌడ్, జైహింద్‌రెడ్డి, దానంపల్లి నారాగౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, గంగారెడ్డి, జహంగీర్, భానుగౌడ్, ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.

మెదక్ నుండి భారీ జన సమీకరణ

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్17 ప్రభాతవార్త: తుక్కుగూడ బహిరంగ సభకు మెదక్ నుండి ఆదివారం భారీగా జనం కదిలారు. పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు. మెదక్ నియోజకవర్గం నుండి జనాన్ని తరలించే బాధ్యత అంతా మ్యాడం బాలకృష్ణ తన భుజాలపై వేసుకున్నారు. అన్ని మండలాల్లో బస్సులు, కార్లు ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున కార్యకర్తలను బహిరంగ సభ కోసం జనం తరిలారు. కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలం నుంచి...

వెల్దుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరుగుతున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ షభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బస్సులు, వివిధ వాహనాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలు వస్తుండటంతో మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలను సభకు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

దయారా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

అమీన్‌పూర్, సెప్టెంబర్17 ప్రభాతవార్త: చిన్న మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటు ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని దయారా గ్రామంలో 85 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన దయారా గ్రామ పంచాయితీ పరిధిలో గత ఐదు సంవత్సరాల కాలంలో 13 కోట్ల 75 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామనఇ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలు నేడు అభివృద్ధికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. దయారా గ్రామ పరిధిలోని 2 కోట్ల 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. నూతన గ్రామ పంచాయితీ ఆవరణలో సొంత నిధులతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు నూతన దేవాలయాలు, మసీదుల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్నికల సమయం ఆసన్నమైన వేల కొత్త బిచనచగాళ్లు ఓట్ల కోసం గ్రామాలకు వస్తారని, ప్రజలు వారి మాయమాటలకు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అనునిత్యం అభివృద్ధి కోసం పరితపించే సీఎం కేసీఆర్ నాయక త్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ దేవా నందం, గ్రామ సర్పంచి బాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు పాండు యాదవ్, కృష్ణ, సీనియర్ నాయకులు రాజు, పంచాయతీరాజ్ డీఈ సురేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పల్గొన్నారు.

తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన విజయభేరి సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, సర్పంచ్ అనిత గుండేరావు పాటిల్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపిటిసి సభ్యులు పండరి నాథ్‌రావు పాటిల్, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, అనిల్ పాటిల్, విఠల్‌రావు, అశోక్ తదితరులు ఉన్నారు.

కొండాపూర్ నుంచి...

కొండాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రభు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న 50వాహనాల్లో 3వందల మంది వరకు పార్టీ శ్రేణులు తరలివెళ్లినట్లు ప్రభు పేర్కొన్నారు.

తుక్కుగూడ సభకు పయనమైన కాంగ్రెస్ శ్రేణులు

క్యాంప్ కార్యాలయంలో జండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

-జాతీయ జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి విముక్తి అయి నేటితో 76 సంవత్సరాలు పూర్తయిందన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియోద్దిన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, సర్పంచ్ ఫోరం మొగుడంపల్లి మండల అధ్యక్షులు బంగారు సురేష్, పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు రాములు నేత, జాంగిర్, మోతిరాం, అబ్దుల్లా, మహమ్మద్‌యుసుఫ్, జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, వార్డు అధ్యక్షులు జాకీర్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, డాక్టర్ చంద్రశేఖర్, వెంకట్, అక్రమ్, గోరే మియా సికిందర్, మహ్మద్ అలీ, శివప్ప, అక్తర్, ప్రేమరాజ్, అక్బర్, ఫరూఖ్, నాగేర్ గౌరి తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మను దర్శించుకున్న జయశ్రీరెడ్డి

మనూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలో నల్లపోచమ్మ ఆలయాన్ని ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ధర్మపత్ని మహారెడ్డి జయశ్రీరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జయశ్రీరెడ్డిని ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా జయశ్రీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

9వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయరాదని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని సమతాస్థల్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారంతో 9వ రోజుకు చేరుకుంది. ఆదివారం దీక్షను గంగేరి శ్రీనివాస్ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 18వ తారీఖు నుంచి ఆరంభం అయ్యే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుంటే తమ సత్తా ఏమిటో చూసిస్తామని హెచ్చరించారు. ప్రతిపక్షాలు మౌనం వీడి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి వర్గీకరణ బిల్లు పెట్టేలా వత్తిడి తేవాలని సూచించారు. కార్యక్రమంలో జె భారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాశపాగ ఇమ్మయ్య, తెలంగాణ సోషల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, ఎమ్మార్పీయస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పంపిణీ చేసిన వీరశైవ సభ్యులు

నదాశివపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆదివారం పట్టణంలో వీరశైవ లింగాయత్ సభ్యులు మట్టి గణపతులను పంపిణి చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించుకుని నవరాత్రులు జరుపుకోవాలని లింగాయత్ కమిటి బాధ్యులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు శివచంద్ర కుమార్ పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి జయప్రకాశ్, ఉపాధ్యక్షులు అగురు శివరాజ్, సుభాష్ సేట్, పట్టణ ప్రధాన కార్యదర్శి గందిగా రాజు, జిల్లా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు పుట్ట నర్సింగ్‌రావు

పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

గుమ్మడిదల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సోనియాగాంధీ విచ్చేస్తున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రము నుండి మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరిన వెలినారు. కార్యక్రమంలో పడమటి మహేష్‌రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, మదేటి బాల్రాజు, మల్లేష్, పడమటి చంద్రారెడినడ, కిరణ్ కుమార్‌రెడ్డి, మలేశ్, వీరాస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు కెఎస్‌జి యువసేన సభ్యులు మలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వీరభద్ర దేవాలయం సత్రంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పాపయ్యచారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాల విశ్వకర్మలు వివిధ సంఘాల నాయకులు ముందుగా జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన చిత్రపటానికి పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కుమార్, బ్రహ్మయ్య, మలప్ప, యాదప్ప, దుర్గేష్, నారాయణ, దొండప్ప, గోపాల్, సంగన్న, చంద్రయ్య, శేఖర్, నర్సింలు, మహిళలు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో...

గుమ్మడిదల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : మండలంలోని గుమ్మడిదల, నల్లవల్లి, కానుకుంట, బొంతపల్లి తదితర గ్రామాలలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులతోకలిసి స్వామివారిని దర్శించుకున్నారు అమీన్పూర్ కార్పొరేటర్ బిజెపి ప్రతినిధి ఎడ్ల రమేష్‌తో పాటు పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు, కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సిహ్మారెడ్డి, పార్టీ అధ్యక్షుడు హుసేన్, మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కమ్మరి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి కాసోజి రవీందర్, కోశాధికారి కమ్మరి మల్లేష్‌చారి, రాళ్లమడుగు ఆంజనేయచారి, లక్ష్మన్‌చారి, రామచంద్రచారి, దామోదర్‌చారి, అశోక్‌చారి, శివకోటయ్యచారి, విగ్నేశ్వర్‌చారి, నరసింహచారి, సిహెచ్ రమేష్‌చారి, సంఘం సభ్యులు విశ్వకర్మలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో...

పటాన్‌చెరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలోగల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు శ్రీధర్‌చారి, దయానంద్‌చారి, చంద్రశేఖర్‌చారి, రాజు, ధనరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో...

సదాశివపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకులకు ముఖ్య అతిథిగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కౌన్సిలర్ విశ్వనాథం, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌చారి, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు నాగభూషణం, నాయకులు అశోక్, రామచంద్రయ్య, మనోహర్ పాల్గొన్నారు.

న్యూ ఎంఐజి కాలనీలో...

రామచంద్రాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎంఐజి కాలనీలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలకు బహుజన రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ చేసినసేవలను ఈ సందర్భంగా నీలం మధు కొనియాడారు. కార్యక్రమంలో రవిచారి, నారాయణ చారరి, కృష్ణమ్మ చారి, మధు పంతులు, గోవర్ధన్ చారి, అశ్విని, నరసింహచారి, మధు చారి, శివచారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మచారి, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

కొల్చారంలో...

కొల్చారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కొల్చారంలోని కాళికాదేవి ఆలయంలో విశ్వకర్మల జెండాను మండల అధ్యక్షులు మాయబ్రహ్మ ప్రభాకర్ చారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి విశ్వజ్ఞ పాండు రంగాచారి, గ్రామ అధ్యక్షులు మనుబ్రహ్మ శ్రీను చారి, మాయబ్రాహ్మ శ్రీనివాస్‌చారి, మ